క్లుప్తంగా

వలస కార్మికుల బతుకులు అధ్వానం

జడ్చర్ల టౌన్: వలస కార్మికుల బతుకులు అధ్వానంగా మారాయని సీఐటీయూ సర్వేలో తేలిందని జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య పేర్కొన్నారు. గురువారం పోలేపల్లి సెజ్‌లోని పరిశ్రమల్లో పనిచేస్తున్న బీహార్, ఉత్తరప్రదేశ్, హరియాణా తదితర కార్మికుల జీవనంపై సీఐటీయూ జిల్లా కమిటీ సర్వే నిర్వహించినట్లు పేర్కొన్నారు. వివరాలను పత్రికలకు విడుదల చేశారు. ఫ్యాక్టరీల్లో కనీస సౌకర్యాలు కల్పించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమను దోచుకుంటున్నారని వాపోయారు. కార్మికుల బతుకులు బాగుచేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

అధ్యక్షుడిగా కృష్ణ మహారాజ్

అడ్డాకుల: పీఆర్‌టీయూ తెలంగాణ మూసాపేట మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడిగా కృష్ణ మహారాజ్, ప్రధాన కార్యదర్శిగా సురేష్ ఎంపికయ్యారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పని చేస్తున్న పీఆర్‌టీయూ తెలంగాణ సంఘం ద్వారా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

ఇప్పటూర్‌లో టీబీ వైద్య శిబిరం



నవాబుపేట: ఇప్పటూర్‌లో మండల వైద్య సిబ్బంది గురువారం టీబీ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్ పరిధిలోని 6 గ్రామాల ప్రజలకు టీబీ పరీక్షలు చేశారు. సిబ్బంది సైతం గ్రామాల్లో వ్యాధి లక్షణాలు కలిగి అనుమానితులుగా ఉన్న వారిని గుర్తించి వారికి తగు సూచనలు, సలహాలు ఇస్తారని తెలిపారు. మందులు అందిస్తారని పేర్కొన్నారు. 31 మందికి క్లో పరీక్షలు చేశారు. ఎంపీహెచ్ఓ శ్రీనివాస్‌లు, శరభలింగం, భవానీ, బాల్‌రాజ్, భాగ్యలక్ష్మి, మాధవి, రజిత, ఆశ కార్యకర్తలు పద్మ, మమత, జ్యోతి, గీత తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని చైతన్య మహిళ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వరి, శ్రీదేవిలు గురువారం ఓ ప్రకటనలో డిమాండ్‌చేశారు. మహిళలు ధరించే చీరలను, గాజులను చిన్నచూపు చూస్తూ.. హేళన చేస్తూ మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మహిళ క్షమాపణ చెప్పాలని అన్నారు. పురుషాధిక్యత అహంకారంతో మాట్లాడడం సరికాదని పేర్కొన్నారు.

డెంగీపై అవగాహన కలిగి ఉండాలి

నవాబుపేట: డెంగీపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని.. అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా టీబీ అధికారి డాక్టర్ రఫీక్ సూచించారు. గురువారం ఆయన మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో డెంగీ బాధితుల ఇంటి పరిసరాలు పరిశీలించారు. సిబ్బంది సైతం వ్యాధులపై తగు సలహాలు, మందులు అందించాలన్నారు. దోమల నివారణ మందును మరోసారి గ్రామం మొత్తం పిచికారీ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట రాములు, బాలమ్మ, శరభలింగం, గోపికృష్ణ, అవినాష్ ఉన్నారు.

బీజేవైఎం కార్యవర్గం ఎన్నిక

పాలమూరు: జిల్లా బీజేపీ కార్యాలయంలో గురువారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా దుర్గాప్రసాద్(మహబూబ్‌నగర్), శ్రీశైలం చారి(దేవరకద్ర), వేణు(జడ్చర్ల), జిల్లా ప్రధాన కార్యదర్శులుగా రాచాల శ్రీధర్(మహబూబ్‌నగర్), శ్రీనాథ్(జడ్చర్ల), రాము(దేవరకద్ర)లతో పాటు జిల్లా కార్యదర్శులుగా చెన్నయ్య యాదవ్, ప్రవీణ్, కురుమూర్తి, చెన్నకేశవులు, శ్రావణి, జిల్లా అధికార ప్రతినిధిగా రేఖ, కోశాధికారిగా అభిషేక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా చెన్నయ్య, జిల్లా కో-కన్వీనర్‌గా అశోక్ యాదవ్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్‌గా గణేష్ నాయక్, జిల్లా ఐటీ సెల్ కో-కన్వీనర్‌గా సుజాతలతో పాటు మరికొందరు సభ్యులను ఎన్నుకున్నారు.

యూనిఫాంల పంపిణీ

హన్వాడ: మహిళా సంఘాల ఆధ్వర్యంలో కుట్టిన యూనిఫాంలను స్కూళ్లకు అందజేశారు. డీఆర్‌డీఓ నర్సిములు ఆధ్వర్యంలో గురువారం హన్వాడలో ఎంఈఓ రాజునాయక్ కార్యక్రమం చేపట్టారు. ఎంపీడీఓ యశోదమ్మ, ఏపీఎం సుదర్శన్ పాల్గొన్నారు.

బై బై గణేశా..



నాగసాల చెరువు వద్ద వినాయక నిమజ్జనం



పుట్టపల్లిలో మట్టి గణపతి నిమజ్జన వేడుకలు



జిల్లాకేంద్రం కోయిల్‌కొండ ఎక్స్‌రోడ్డులో..



జడ్చర్లలో లడ్డును తీసుకువెళ్తున్న భక్తులు



రాయపల్లిలో లడ్డు వేలం

జడ్చర్ల టౌన్: పట్టణ పరిధిలో ఆరు రోజులుగా పూజలందుకుంటున్న గణనాథులను ఆయా మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో గురువారం నిమజ్జనానికి తరలించారు. శ్రీవెంకటేశ్వరనగర్‌లో లడ్డు వేలంలో గంగాపురం గ్రామానికి చెందిన టంకశాల శ్రీనివాసులు రూ.3లక్షలకు దక్కించుకున్నారు. ఇదే మంటపం వద్ద కలశాన్ని సామశివలింగం గౌడ్ రూ.90వేలకు, హుండిని రాజేష్‌గౌడ్ రూ.40వేలకు, మొక్కలను రూ.21,500లకు అనీల్ దక్కించుకున్నారు. లక్ష్మీవెంకటేశ్వర ఎంప్లాయిస్ కాలనీలో లడ్డును రూ.2లక్షల1116 లకు గంటా మోహన్‌రెడ్డి దక్కించుకున్నారు. రెండవ లడ్డును మురళి రూ.76,116లకు, కలశాన్ని వెంకట్‌రెడ్డి రూ.28,116లకు దక్కించుకున్నారు.

రాజాపూర్: మండలంలోని రాయపల్లిలో కురువ యాదవ సంఘం గణపతి నిమజ్జనానికి తరలాడు. ఈ సందర్భంగా వేలం పాటలో కుర్వ చిన్న బుడ్డయ్య రూ. 28 వేలకు లడ్డును దక్కించుకున్నాడు. చిన్న లడ్డును ఇక్కి లింగమయ్య రూ. 20వేల ఏడువందలకు దక్కించుకున్నాడు.

భూత్పూర్: పట్టణంతో పాటు అమిస్తాపూర్‌లో గణనాథులు నిమజ్జనానికి తరలివెళ్లాయి.

దేవరకద్ర రూరల్: డోకూర్ సమీపంలోని తపోవన్ పాఠశాలలో వినాయకుడు నిమజ్జనానికి తరలాడు. లడ్డును వేలంలో 8, 9,10వ తరగతి విద్యార్థులు రూ. 12 వేలకు దక్కించుకున్నారు. పుట్టపల్లిలో మట్టి వినాయకుడి నిమజ్జన వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి ఒక బిందె నీరుతో పాటు, పాలను తీసుకువచ్చి విగ్రహంపై పోస్తూ నిమజ్జనం చేశారు. అదేవిధంగా వేలంలో స్వామి వారి లడ్డూను రూ. 54 వేలకు పుట్టపల్లికి చెందిన శేరి రవీందర్ రెడ్డి దక్కించుకున్నారు.

పూజలందుకొన్న గణనాథుడు



జిల్లాకేంద్రం లక్ష్మీనగర్ కాలనీలో ప్రతిష్టించిన గణపయ్య



అన్నదానం చేస్తున్న డీఐజీ ఎల్.ఎస్ చౌహాన్, ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లా పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన సురక్ష గణనాథుడి దగ్గర గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్.ఎస్ చౌహాన్ హాజరై భక్తులకు అన్నదానం చేశారు. ఎస్పీ డి.జానకి, అదనపు ఎస్పీలు రాములు, సురేష్‌కుమార్, సీఐలు శివకుమార్, ఇజాజుద్దీన్, ఆర్ఐలు నగేష్, కృష్ణయ్యలు పాల్గొన్నారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీ ప్రసన్న ఆంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం అన్నదానం చేశారు.

నవాబుపేట: మండల పరిధిలోని గ్రామాల్లో వేడుకలు ఘనంగా సాగుతున్నాయి.

దేవరకద్ర: దేవరకద్ర మండల కేంద్రంలోని వాసవీ కన్యకపరమేశ్వరి దేవాలయ ఆవరణలో ఉన్న గణపతి ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



నవాబుపేట శివాలయంలో..



దేవరకద్రలో గణపతి ఆలయంలో..



జడ్చర్లలో తాలూకా క్లబ్‌లో..



జడ్చర్లలో చిన్ని గణపయ్యల ఊరేగింపు. .



జడ్చర్లలో శ్రీనివాసనగర్‌లో..



దేవరకద్ర తపోవన్ పాఠశాలలో..



జడ్చర్లలో విద్యానగర్‌లో కోలాటం వేస్తున్న మహిళలు



జడ్చర్లలో గౌరిశంకర్‌కాలనీలో..



జడ్చర్లలో విద్యానగర్ కాలనీలో..



జడ్చర్లలో నృత్యాలు



పాలమూరులో కోలాటం

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలో ప్రతిష్టించిన గణపతులను ఈ నెల 15న నిమజ్జనం చేయనున్నారు. ఈ మేరకు అధికారులు పెద్ద చెరువు వద్ద గురువారం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. విద్యుత్ లైట్ల ఏర్పాటు, క్రేన్ సదుపాయంపై చర్చించారు. చెరువు వెనుక వైపు ప్రాంతం అంతా చదును చేయడానికి జేసీబీతో పనులు ప్రారంభించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎస్ఐ నాగన్న, ఎంపీఓ శ్రీనివాసరెడ్డి, ఈవో సీత్యానాయక్, వెంకట్రాములు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



హన్వాడ: ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది ప్రస్తుత సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తహసీల్దార్ కిష్యానాయక్ అన్నారు. గురువారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ యశోదమ్మ, ఎంఈఓ రాజ్‌నాయక్, మాజీ ఎంపీపీ బాలరాజు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు జగన్మోహన్‌గౌడ్, కిష్యానాయక్, వినోద్, మల్లేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి అధికారికంగా నిర్వహించాలి

నవాబుపేట: విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సంఘం మండల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి మండలంలో విశ్వకర్మ విగ్రహం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు నర్సింహచారీ, వెంకటయ్య, బోజయ్యచారి, సుదర్శన్, బ్రహ్మం, సుధాకర్‌చారి, పాండురంగయ్యచారీ, శ్రీనివాస్‌చారి, రాఘవేంద్రచారి, ఆనంద్ తదితరులు ఉన్నారు.

చైల్డ్ హెల్ప్‌లైన్‌పై అవగాహన

రాజాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098 వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. లైంగికదాడులు, బాల్యవివాహాలు, బాలకార్మికుల అక్రమ రవాణ తదితర ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే 1098కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కోఆర్డినేటర్ శివకుమార్, యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

దేవరకద్ర రూరల్: క్రీడలతో మానసికోల్లాసం, ఆరోగ్యం కలుగుతుందని తహసీల్దార్ ఎల్లయ్య అన్నారు. కౌకుంట్ల మండలంలోని పేరూర్‌లో యాదవ వీధి గణపతి మండపం వద్ద గురువారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. వివిధ గ్రామాలకు చెందిన 30 టీంలు పాల్గొంటున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌సాగర్, బండారి శ్రీనివాస్, బురాన్, సత్యనారాయణ, రమేష్, వెంకట్‌రెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం



ఉపాధ్యాయులు, విద్యార్థులను అవార్డులతో సన్మానిస్తున్న డీఈఓ రవీందర్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని డీఈఓ రవీందర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో వివిధ ప్రైవేటు పాఠశాలల్లో ఎక్కువ జీపీఏలు సాధించిన విద్యార్థులు, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల అందజేత కార్యక్రమం గురువారం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసారి కూడా పెద్ద ఎత్తున జీపీఏలు సాధించాలని సూచించారు. గవర్నమెంట్ పీపీ జనార్దన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇటువంటి సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, మాధవి, రాంచంద్ర, అంజిరెడ్డి, రాఘవేందర్‌గౌడ్, అత్తర్, నాజియా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుంది



పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ నాగలక్ష్మి

గండీడ్: క్రీడలతో చక్కటి క్రమశిక్షణ అలవడుతుందని తహసీల్దార్ నాగలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్‌జీఎఫ్ బాలురు, బాలికల అండర్ 14, అండర్ 17 మండల స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు దేహ దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. మాజీ ఎంపీటీసీ బాలయ్య, హెచ్ఎం జనార్దన్, ఉపాధ్యాయులు జనార్దన్, సుదర్శన్‌రావు, సత్యనారాయణ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

యూడైస్ పై నిర్లక్ష్యం వహించవద్దు



మాట్లాడుతున్న ఎంఈఓ మంజులాదేవి

జడ్చర్ల టౌన్: పాఠశాల అభివృద్ధికి ఆధారమైన యూడైస్ పట్ల నిర్లక్ష్యం వహించకుండా అన్ని వివరాలు స క్రమంగా నమోదు చేయాలని ఎంఈఓ మంజులాదేవి సూచించారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో.. హెచ్ఎంలు, ప్రిన్సిపాళ్లు, ఎస్ఓలతో నిర్వహించిన శిక్షణ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల సంఖ్యతోపాటు ఉపాధ్యాయుల వివరాలు సైతం నమోదు చేయాలని సూచించారు. నెలాఖరులోగా యూడైస్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా అభివృద్ధికి నిధులు మంజూరు అవుతాయన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కోడ్‌ల కేటాయింపు ఉంటుందన్నారు. సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా యూడైస్ నమోదు వివరాలపై శిక్షణ ఇచ్చారు. సమావేశంలో ఎంఎన్ఓ జగదీశ్, ప్రభుత్వ, ప్రైవేట్ కు చెందిన 156 పాఠశాలలు, కళాశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ శివరామకృష్ణ

అడ్డాకుల: చిన్న చిన్న సమస్యలకు భయపడి విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని ప్రిన్సిపాల్ శివరామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటర్ స్థాయిలో విద్యార్థులు అధిక మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. దినచర్యలో యోగా, వ్యాయామం అలవాటు చేసుకుని ఒత్తిడిని దూరం చేసుకోవచ్చన్నారు. ఒత్తిడికి గురైనప్పుడు లెక్చరర్లను సంప్రదించాలని సూచించారు. మానసిక సమస్యలు ఉంటే 14416 నంబరును సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ కౌన్సిలర్ గెమ్యానాయక్, లెక్చరర్లు తదితరులు ఉన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



వైద్యపరీక్షలు చేస్తున్న డా. అబ్దుల్‌రబ్

భూత్పూర్: మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మండల వైద్యాధికారి అబ్దుల్‌రబ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని గోప్లాపూర్‌లో అంగన్‌వాడీలో పోషణ్ వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. పలు సూచనలు చేశారు. చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సీహెచ్ఓ ఆయూబ్‌ఖాన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసీం సుల్తానా, అంగన్‌వాడీ టీచర్ కవిత, బాలేశ్వరి, తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరివాడ అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం పోషణ పక్షం నిర్వహించారు. పోషకాహార లోపానికి గురికాకుండా గర్భిణులు, బాలింతలు, పిల్లలు జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని పేర్కొన్నారు. కౌన్సిలర్లు కుమ్మరి రాజు, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు అంజనమ్మ, అంజలి పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి



జిల్లా కేంద్రంలో నివాళి అర్పిస్తున్న నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి వామపక్ష వాదులకు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. కొండపల్లి రాము, అంజి, రాజశేఖర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: సీతారాం ఏచూరి మృతిపై ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం సంతాపం ప్రకటించారు. కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. నాయకులు ప్రశాంత్, భరత్, సాయి, నందు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు. పీయూలో పలు విద్యార్థి సంఘాల నాయకులు నివాళి అర్పించారు. కార్తిక్, రాము, కమలాకర్, దేవరాజ్, గణేష్ పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: సీతారం ఏచూరి మృతిపై మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ ఓ ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.

నిండు కుండలా పెద్దచెరువు



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రం లోని పెద్దచెరువు పూర్తిగా నిండింది. ఎగువ ప్రాంతంలోని చెరువులు సైతం నిండటంతో భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రజారోగ్య, ఇంజినీరింగ్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు. గురువారం బీకేరెడ్డి కాలనీ వైపున ఉన్న తూమును తెరిచారు. దీని గుండా ఒకరోజు మాత్రమే వరద నీటిని కిందికి వదలాలని ఆ తర్వాత మూసేయాలని నిర్ణయించారు. ఇదే విషయమై మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్‌తో కలిసి అక్కడికి వెళ్లి పరిస్థితిని ఈఈ విజయభాస్కర్‌రెడ్డి వివరించారు. అందుకు చైర్మన్ సైతం అంగీకరించారు. అయితే మళ్లీ వర్షాలు వచ్చినా వరద తాకిడిని మినీ ట్యాంక్‌బండ్ తట్టుకునేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. మరోవైపు ఈ చెరువులో చేపల పెంపకం చేపట్టామని, వాటికి ఎలాంటి అవాంతరాలు కలగకుండా చూడాలని ముదిరాజ్ సంఘం నాయకులు విన్నవించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

జడ్చర్ల టౌన్: పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. గురువారం జడ్చర్ల ఏరియా ఆస్పత్రి ప్రాంగణంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులతో కలసి చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి శానిటరీ, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ, సూపర్‌వైజర్లకు 5 నెలలుగా జీతాలు రావటం లేదని వాపోయారు. ఆస్పత్రి కార్మికులు నర్సింహులు, నాగరాజు, నవీన్, మల్లేష్, అలివేల, శివలీల, సుక్కమ్మ, పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై నిరసన



పాలమూరు: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పాలమూరు బీజేపీ శాఖ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు. రాహుల్ విదేశీయుడా అంటూ ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ నేతలు ఎవరూ దేశం గురించి కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. రాహుల్ గాంధీని వెంటనే కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

12 నెలలుగా జీతం లేదు

మహమ్మదాబాద్: ఆరోగ్యం బాగా లేకున్నా అలాగే పని చేస్తున్నామని.. తమ డబ్బులు ఎప్పుడు ఇస్తారని మండల పంచాయతీ కార్మికులు ప్రశ్నించారు. గురువారం తహసీల్దార్ తిరుపతయ్యకు వినతి పత్రం సమర్పించారు. కొన్నేళ్లుగా మహమ్మదాబాద్ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా 12 నెలల నుంచి జీతం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కుటుంబాలని పోషించుకోలేకపోతున్నామని పేర్కొన్నారు. తమతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని.. డబ్బులు ఇస్తారన్న నమ్మకం సన్నగిల్లుతోందని వాపోయారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని కోరారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99516 02829

మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557

నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785

వనపర్తి జిల్లా: 95539 55603

జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603

నారాయణపేట జిల్లా: 90109 62007

Office mail : advtmbnr@gmail.com